షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 3 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-

# రేవంత్ బిగ్ టాస్క్



- రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పది నెలలు అవుతోంది.
- కానీ.. ఇంతవరకు విస్తరణకు మాత్రం నోచుకోవడం లేదు
- ఆలస్యం అవుతున్న కొద్దీ రోజురోజుకూ ఆశావహుల సంఖ్య పెరుగుతూనే ఉంది.
- ఇక రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు క్లారిటీ వస్తుందని అనుకుంటున్నప్పటికీ ప్రతిసారీ వాయిదా పడుతూనే ఉంది.
- ఆ ఆరుగురి ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది
- ఇప్పుడున్న కేబినెట్‌లోనూ చాలా వరకు నేతలు రేవంత్ కు తోడుగా నిలబడడం లేదనే టాక్ నడుస్తోంది
- దాంతో ఆ ఆరుగురి ఎంపిక ఆయన కనుసన్నల్లోనే జరగాలనే భావనతో రేవంత్

హైదరాబాద్

కేబినెట్ విస్తరణ ఇప్పుడు అప్పుడు అంటూ లీకులు ఇవ్వడమే తప్పితే.. ఇంతవరకు విస్తరించింది అయితే లేదు. అటు పార్లమెంట్ ఎన్నికలు ముగిసి కూడా వంద రోజులు ఎప్పుడో గడిచాయి. ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పది నెలలు అవుతోంది. కానీ.. ఇంతవరకు విస్తరణకు మాత్రం నోచుకోవడం లేదు. ఆలస్యం అవుతున్న కొద్దీ రోజురోజుకూ ఆశావహుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో అధిష్టానానికి పెద్ద టాస్కులా మారింది.కేబినెట్ విస్తరణపై.. ఇటు ముఖ్యమంత్రి, అటు అధిష్టానం మధ్యం సయోధ్య కుదరడం లేదనే ప్రచారం కూడా ఉంది. అటు రేవంత్ రెడ్డి సిఫారసులు చేస్తుండడం.. పలువురు సీనియర్లు కూడా వారికి తోచిన వారి పేర్లు ఇస్తుండడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇక రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు క్లారిటీ వస్తుందని అనుకుంటున్నప్పటికీ ప్రతిసారీ వాయిదా పడుతూనే ఉంది. ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ఢిల్లీకి 23 సార్లు వెళ్లారు. అందులో మెజార్టీ ప్రయాణాలు కేబినెట్ విస్తరణపై చర్చించేందుకు వెళ్లారని ప్రచారం. నిన్న సాయంత్రం కూడా రేవంత్ మరోసారి ఢిల్లీకి వెళ్లారు. దాంతో మరోసారి కేబినెట్ విస్తరణ అంశం మరోసారి తెరమీదకు వచ్చింది.రేవంత్ అధికారం చేపట్టాక 12 మందితో కేబినెట్ కొలువుదీరింది. మరో ఆరుగురికి ఛాన్స్ ఉండడంతో.. ఆ ఆరుగురి ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పుడున్న కేబినెట్‌లోనూ చాలా వరకు నేతలు - మిగతా3లో



## ఇకపై ఆర్టీసీలో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే !

- ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం.
- తోషిబా పరిశ్రమ సందర్శన, పెట్టుబడులకు, ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం
- ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్స్ ప్రపంచానికే ఆదర్శం.
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు
- జపాన్ దేశంలో రెండోరోజు బిజీ బిజీగా గడిపిన భట్టి

హైదరాబాద్

జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం మరియు పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు ఆయన టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న - మిగతా3లో




## ఢిల్లీలో డ్రగ్స్ కలకలం

- రూ.2వేలకోట్ల విలువైన కొకైన్ సీజ్
- పక్కా సమాచారం మేరకు స్పెషల్ టీం సౌత్ ఢిల్లీలో దాడులు
- నిందితుల నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను స్వాధీనం
- ఇద్దరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకైన్ స్వాధీనం

# బీజేపీ నూతన యాక్షన్ ప్లాన్

- నేటి నుంచే రంగంలోకి..
- బాధితులను ఆదుకునేందుకు నేటి నుంచే తమ పోరాటం ఉంటుంది
- పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది
- ఈసారి మేము ఏదీ చెప్పి చేయం
- హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు
- ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు.
- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్

హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యాచరణ రేపు(గురువారం) ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు నేటి నుంచే తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు - మిగతా3లో



## గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి కృషి

- ‘ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్’ను ప్రారంభించిన ప్రధాని
- సుమారు 63 వేల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయి
- 5 కోట్లకు పైగామంది లబ్ధి పొందుతారు
- భగవాన్ బిర్సా ముండా పుట్టిన నేల నుంచి ఈ పథకం ప్రారంభం కావడం ఆనందంగా ఉంది
- 40 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభం కానున్నాయి

# ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్

- మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..?
- మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదు
- మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు
- బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు..?
- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు లాంటిది



హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..? అని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని - మిగతా3లో



## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు..

- భారతీయులకు సూచన
- ఇజ్రాయెల్‌పై ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు
- ఆ దేశంలో ఉన్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలి
- సహాయ సహకారాల కోసం టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలి
- పరిస్థితులు, భద్రతా పరిస్థితిలో తీవ్రతను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది

# హైడ్రా వాటినే కూల్చివేస్తోంది

- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలనే కూల్చివేస్తోందని వెల్లడి
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు 800 చెరువులను కబ్జా చేశారని ఆరోపణ
- రాహుల్ గాంధీకి, హైడ్రాకు సంబంధం లేదన్న పీసీసీ చీఫ్



హైదరాబాద్

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలనే హైడ్రా కూల్చివేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులను కబ్జా చేశారని ఆరోపించారు. అందుకే వారు హైడ్రా కూల్చివేతలకు భయపడుతున్నారన్నారు. అసలు రాహుల్ గాంధీకి, హైడ్రాకు సంబంధం ఏమిటి? అని నిలదీశారు. - మిగతా3లో

# పర్యాటక క్షేత్రంగా దత్త ఆశ్రమం





దత్తమండప ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 02 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ లోని శ్రీశ్రీశ్రీ దత్త సభా మండపాన్ని ప్రారభించడం ఆనందంగా ఉందని సచ్చిదానంద స్వామి ఆశీస్సులు మన అందరిపై ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు దుండిగల్ లో నూతనంగా నిర్మించిన దత్త సభా మండపాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఒడుదుడుకులు మధ్య గణపతి సచ్చిదానంద ఆశ్రమాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం ఆనందంగా ఉందన్నారు,ప్రపంచ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు,ప్రతి ఏటా మైసూర్ లో జరగాల్సిన దసరా ఉత్సవాలు తెలంగాణ లో ప్రారంభించడం స్వామి ఆశీర్వాదమని అన్నారు,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ అవదూత శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద ఆశీస్సులతో శ్రీశ్రీ దత్త విజయానంద ఆశీస్సులతో గణపతి సభా మండపాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు హిందు సాంప్రదాయం విలువలు యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన సచ్చిదానంద స్వామీజీ నిర్ణయం ఎనలేనిదన్నారు,దత్త విజయానంద స్వామి మాట్లాడుతూ పెద్ద అపాయం వచ్చి అగ్నిదేవుడు తాండవించి ఆలయం బూడిదైన చెక్కు చెదరణ ఆత్మ విశ్వాసంతో దత్త సచ్చిదానంద ఆశీస్సులతో ఆలయాన్ని పునర్నిర్మించడం ఆనందంగా ఉందన్నారు రేవంత్ రెడ్డి కి ఎన్ని పనులున్నా ఆలయ ప్రారంభోత్సవానికి రావడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజల కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో దత్త సచ్చిదానంద స్వామి తోపాటు ప్రభుత్వ సలహాదారు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు







ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 02 :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఆడపడుచులు ఆటలాడుకుంటూ అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ నిజాంపేట్ లోని మధురానగర్ శ్రీనివాస్ నగర్ బండారి లే ఔట్ ప్రాంతాలలో మొదటిరోజు ఎంగిలి పూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను లాంచనంగా ప్రారంభించారు.

**మధురంగా బతుకమ్మ వేడుకలు....**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మధురా నగర్ నందు "మిహిరియా ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్" ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బతుకమ్మ ఘాట్ లను ప్రారంభిస్తూ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

**మిహిరియా ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ :-**
**ధనలక్ష్మి వసంత గాయత్రి సుజాత రాణి ప్రభ నాగలక్ష్మీ ఉమా....**

**శ్రీనివాస్ నగర్ లో...**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాస్ నగర్ నందు "స్ఫూర్తి మహిళా గ్రూప్" ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో భాగంగా నూతనంగా ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాట్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడపడుచులను చల్లంగా చూడమంటు ఆడపడుచులు మొక్కుకుంటూ అత్యంత వైభవంగా నిర్వహించే పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ వేడుకల్లో స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్ :- అధ్యక్షురాలు కొడారి రమాదేవి ఉమాదేవి శివ కుమారి గీత పల్లవి రమాదేవి మంజుల యశస్విని రాజేశ్వరి చందు లక్ష్మి భాగ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ కార్పొరేటర్ లు ప్రణయ ధన్ రాజ్ యాదవ్ రాఘవేంద్రరావు బాలాజీ నాయక్ విష్ణువర్ధన్ బొర్రా దేవి చందు ముదిరాజ్ కో- ఆప్షన్ సభ్యులు ఏనుగు అభిషేక్ రెడ్డి చంద్రగిరి జ్యోతి సతీష్ సీనియర్ నాయకులు సతీష్ విష్ణు రాంబాబు మద్దయ్య రామలక్ష్మా రెడ్డి రమేష్ శంకర్ సాంబ శివారెడ్డి స్వామి దశరథ్ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 02:** మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం స్నేహాలయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మెట్ పల్లి సాయి కృష్ణ థియేటర్ ఎదురుగా ఇ మహాత్మా గాంధీ విగ్రహానికి జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు స్నేహాలయ యూత్ అధ్యక్షుడు కోట కిరణ్ వాసవి దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్ పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి ఎలిమి రవి కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ వాసవి విద్యా కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్ పుల్లూరి నవీన్ చాడ చందు కొత్త నవీన్ ఎలుగందుల జలంధర్ చిటిమెల్లి శ్రీనివాస్ ఎలుగందుల అజయ్ నూనె నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఆలేరులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆలేరు ఆర్యవైశ్య సంఘం అఖిలపక్ష కమిటీల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ విగ్రహ వ్యవస్థాపకులు చింతకింది రామానుజం అఖిలపక్ష కమిటీ కో-కన్వీనర్ ఎండి సలీం ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్ సముద్రాల సత్యం సిహెచ్ ప్రకాష్ గందె అంజయ్య సిహెచ్ నాగయ్య బొమ్మగంటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 02:** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో శాంతియుతంగా పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని రామారావు అన్నారు గాంధీజీ 155 వ జయంతి సందర్భంగా గాంధి చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడి కి ఘనంగా నివాళు లు అర్పించారు. అలాగే స్వాతంత్ర్య సమర యోధులు భారత రత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి 120 వ,జయంతి సందర్భంగా లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. జై జవాన్ జై కిసాన్ నినాదంతో సైనిక పరంగా వ్యవసాయ పరంగా పటిష్ట పరిచిన దార్శనికుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ కిరణ్ మహేష్ గోపాల్ రెడ్డి సాయి రమేష్ రాజబాబు రవికుమార్ రమేష్ ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విజయ సాయి సెంట్రల్ హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 02:** మెట్ పల్లి లోని విజయ సాయి సెంట్రల్ హైస్కూల్ లో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థినిలు ఉపాధ్యాయులు బతుకమ్మ ఆట పాటలతో హైస్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థిని లు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఘనంగా బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ డైరెక్టర్ శ్రీరామ్ భూపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 02:** మెట్ పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బుచ్చిరెడ్డి పురుషోత్తం మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 02 :** మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి పురస్కరించుకొని ఖాది బండార్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకొని పాత బస్టాండ్ చౌరస్తాలోని శాస్త్రీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ సెక్రెటరీ గూండా రాకేష్,క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్ మహాజన్ నర్సింలు వడ్డేపల్లి శ్రీనివాస్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ పోలీస్ శ్రీనివాస్ దొంతుల ఆంజనేయులు మహాజన్ శివకుమార్ తుకారాం మర్రి భాస్కర్ వేల్ముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి 120 వ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 02 :** మెట్ పల్లి శాస్త్రి చౌరస్తా వద్ద శాస్త్రి యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం భారతదేశ రెండవ ప్రధాని అయినటువంటి లాల్ బహదూర్ శాస్త్రి 120 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శాస్త్రి యువజన సంఘం సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మరియు శాస్త్రి యువజన సంఘం అధ్యక్షులు శ్రీ కోట గంగాధర్ బొమ్మ కంటి అనిల్ దయాకర్ ప్రభాకర్, యూత్ చైర్మన్ చకినం కేదారి నాథ్ సోషల్ యాక్టివిటీ చైర్మన్ వెలుగందుల అఖిల్ షికారి నితిన్ హర్షిత్ సందీప్ మహేష్ ప్రభాకర్ నాగరాజు నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి పరపతి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 02:** స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వాసవి పరపతి సంఘం అధ్యక్షుడు ఐడియా (సముద్రాల) శ్రీనివాస్ నేతృత్వంలో బుధవారం మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్డు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్ ఉపాధ్యక్షుడు తోట ప్రశాంత్ సభ్యులు మణికంఠ బెలిదె సంతోష్ ఆర్యవైశ్య సంఘం నాయకులు గార్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాక లో గాంధీకి నివాళులర్పించిన మోకు దెబ్బ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 02:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ నేతృత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బుధవారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు దూడల రమేష్ గౌడ్ ఆలేరు మండల కార్యదర్శి దూడల సాగర్ గౌడ్ మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర్యం కోసం ఉప్పు సత్యాగ్రహం నిర్వహించి హింసా వాదం లేకుండా భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ ప్రపంచానికి దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీమగాని సంతోష్ గౌడ్ నమిలే రాజయ్య గౌడ్ గడ్డ మీది రాజు గౌడ్ మాసాపేట నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 02:** గాంధీ జయంతి సందర్భంగా స్థానిక జమ్మికుంట గాంధీ చౌరస్తాలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం స్వచ్ఛా హి సేవా కార్యక్రమంలో భాగంగా శివాలయం పరిసరాలలో చెత్తను శుభ్రం చేసి సివిల్ హాస్పిటల్ దగ్గర మొక్కలు నాటారు

అనంతరం ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించి వారిని అభినందించిన జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు కమీషనర్ ఎం డీ అయాజ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి కౌన్సిలర్ లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాకతీయ కాలనీ ఫేజ్ 2 లో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 02:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల లోని కాకతీయ కాలనీ ఫేస్ 2 లో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ అస్తిత్వానికి సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ పండుగ ప్రకృతిని ,పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో నే ప్రత్యేకతను చాటుకుంది. తర తరాలుగా మహిళా సామూహిక శక్తికి,ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ,ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ సందర్భంగా పల్లెలు పట్టణాలు బేధం లేకుండా మహిళలతో పిల్లా పాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుంది. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటా పాటలతో ఆనందోత్సాహాల నడుమ ఆడబిడ్డలు జరుపుకుంటారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతి మాత బతుకమ్మ వెలుగులు నింపాలని ప్రార్థించారు. ఈ బతుకమ్మ సంబరాలలో కాలనీలో ఉన్న మహిళలు అందరూ పాల్గొన్నారు.

## తిప్పన్న పేట గ్రామంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు జగిత్యాల మండలం ప్రతినిధి అక్టోబరు 02:** అహింసా శాంతి మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి కి జగిత్యాల అర్బన్ మండలం తిపన్నపేట గ్రామంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ పంచాయతీ కార్యదర్శి కొమురయ్య కారో బార్ రమేష్ పంచాయతీ సిబ్బంది ఆశావర్కర్లు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన కు మహిళా శక్తి క్యాంటీన్లు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి అక్టోబరు 02:** మహదేవ్ పూర్ మండలకేంద్రంలో కొమురం భీం సెంటర్ లో కాటారం మండలం కొత్తపల్లి వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్ లను మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు కాటారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పి కిరణ్ ఖరే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన కు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యం గా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.





మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తాయని ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు.

ఈ క్యాంటీన్ ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ స్థానిక ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడానికి దోహదపడతాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్యాంటీన్ ల ప్రాముఖ్యత మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధానాలు మహిళా శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జిల్లాలోని మహిళలు మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి డిఆర్డిఓ అవినాష్ డిపిఓ నారాయణ రావు మహాదేవ్ పూర్ కాటారం మండలాల తహసిల్దార్ లు ఎంపీడీవోలు కాంగ్రెస్ నాయకులు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ జయంతి స్మరణలో ప్రణవ్ బాబు

**స్వాతంత్రం కోసం మహాత్ముడు చేసిన సేవలు మరువలేనివి**

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్**

**వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ట సంస్థ సందర్శన**

**నిర్వాహకులతో కలిసి రాట్నం మీద నూలు వడికిన ప్రణవ్**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 02** :గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని చెప్పి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయడానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి కొరకు, సత్య మార్గంలో గాంధీ చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.అనంతరం జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల గ్రామములో గల వావిలాల ఖాదీ గ్రామో ద్యోగ్ ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని కార్మికులతో కలిసి రాట్నం మీద నూలు వడికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రణవ్ కు స్వాగతం పలికారు. ప్రతీ ఏటా నిర్వహించే అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు. గాంధీ ద్వారా నెలకొల్ప బడిన ఈ ఖాదీ బండార్ సంస్థ 1929లో ప్రారంభమై,1983లో మెట్ పల్లి నుండి విడిపోయి సొంత సంస్థగా ఏర్పడిందని తొలిసారిగా ఏర్పడిన ఈ సంస్థకు మాజీ ప్రధాని పివి నరసింహ రావు చైర్మన్ గా కొనసాగారు. తదనంతరం వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావు సుదీర్ఘ కాలంగా చైర్మన్ గా కొనసాగారని ఖాదీ కమిషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఈ సంస్థ అభివృద్ధికి రాజేశ్వర్ రావు దోహదపడ్డారని తెలిపారు.ప్రజల్లోకి ఖాదీ యొక్క విశిష్టతను గ్రామ గ్రామాన తెలుసుకోవడానికి అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం చేస్తారని నిర్వాహకులు తెలిపారు.



తనుగుల ఆరు గ్రామాలకు సంబంధించిన తనుగుల చెరువును ప్రణవ్ సందర్శించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పూర్తిగా దగ్ధం అయ్యిందని గ్రామస్తులు తెలుపగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతులకు సంబంధించిన విషయం కాబట్టి ఎలాంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రణవ్ కోరారు.

# పీర్జాది గూడలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 02:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ....భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మాగాంధీ చేసిన అసమానమైన కృషిని స్మరించుకుంటూ మహాత్ముడు నమ్మిన సత్యం అహింసా మార్గంలో మనందరం నడుచుకోవాలని ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలను తమను తాము పునః సమీక్షించుకోవాలని ఆయన




అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కొల్తూరి మహేష్ మధుసూదన్ రెడ్డి దొంతిరి హరి శంకర్ రెడ్డి నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఏనుగు మనోరంజన్ రెడ్డి జావీద్ ఖాన్ నిర్మల ఆంజనేయులు



యాసారం శ్రీనివాస్ బాలరాజు గడీల జగన్ రెడ్డి చిర్ర సంతోష్ శంకర్ రావు శ్యామల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పండగ సెలవులకు గ్రామాలకు వెళ్తున్నారా జాగ్రత్తలు తీసుకోవాలి- మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 02:** మెట్ పల్లి సర్కిల్ పరిధిలోని ప్రజలు దసరా బతుకమ్మ సెలవులకు వారి వారి సొంత ఊర్లకు వెళ్తున్నప్పుడు ఇంటిలో విలువైన వస్తువులు పెట్టకుండా జాగ్రత్తగా ఉండాలని ఇరుగు పొరుగు వారికి సమాచారం అందించి మీరు మీ సొంత ఊర్లకు వెళ్ళాలని మీ ఏరియాలో కొత్త వ్యక్తులు ఎవరన్నా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని లేదా డయల్ 100కు ఫోన్ చేసి అనుమానితుల గురించి పోలీసులకు సమాచారం అందించి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి ముందు చూపుతో వ్యవహరిస్తే దొంగతనాలు అనేవి జరగవని మెట్ పల్లి సర్కిల్ లోని ప్రజలందరికీ మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు



# 75 వసంతాల చైనా

75 ఏళ్ల కిందట, 1949, అక్టోబర్ 1న చైనాలో ప్రజారాజ్యం ఏర్పాటును ప్రపంచానికి ప్రకటించాడు, మావో జెడాంగ్. తాము పురుడుపోసిన ఈ నూతన సమాజానికి, 'సోషలిస్ట్ రిపబ్లిక్' అన్నపేరు పెట్టలేదు. ఈ సరికొత్త చైనాకి పీపుల్స్ రిపబ్లిక్ అని నామకరణం చేశారు కమ్యూనిస్టులు. ఇప్పుడే ఏర్పడిన ఈ ప్రజారాజ్యం, వెనువెంటనే సామ్యవాద దేశంగా మారబోదన్నది చైనా కమ్యూనిస్టు పార్టీ అంచనా. 1931లో జపాన్ సామ్రాజ్య వాదులు ఉత్తర చైనాను ఆక్రమించినప్పుడు మొదలై పద్ధెనిమిదేళ్ల పాటు మండిన యుద్ధపు మంటల్లో కోటి 50 లక్షల మంది బలయితే, ఆ శిథిలాలపై కొత్త రాష్ట్రాన్ని, సమాజాన్ని నిర్మించడానికి నడుముకట్టిన కమ్యూనిస్టులకు సామ్యవాద సమాజానికి దారితీసే ఆ తోవపై దశాబ్ధాల ప్రయాణం ముందున్నదన్న విషయంపై ఆనాడే స్పష్టత ఉంది.'ఇకపై చైనా ప్రపంచంలో శాంతి, స్వేచ్ఛలని కోరుకునే ప్రపంచ దేశాలన్నిటికీ చెందుతుంది' అని 1949, సెప్టెంబర్ 21న జరిగిన చైనా ప్రజా రాజకీయ సంప్రదింపుల సభ (చైనీస్ పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్) మొదటి ప్లీనరీ సమావేశంలో మావో ఎలుగెత్తి చాటాడు.







ఒడిదుడుకులకు తలొగ్గక, శాయశక్తులా తమ నాగరికత అభివృద్ధికి, ప్రజాశ్రేయస్సు పెంపునకు పాటు పడుతూనే; నూతన చైనా ప్రపంచశాంతి, స్వేచ్ఛలకి దన్నునిస్తుందని ప్రకటించాడు. 'మనం సగర్వంగా నిలబడ్డాం! ఇకపై అవమానాలు, తలవంపుల కింద మన దేశం నలగబోదు' అని ఉద్ఘాటించాడు. ఆ సభలో మావో అన్నమాటలు, ఆనాడు ప్రపంచమంతటా జరుగుతున్న సామ్రాజ్య వాద వ్యతిరేక ఉద్యమాల ఆశయాలకు ప్రతిబింబం. భారతదేశంలో నెహ్రూ కాని, ఈజిప్టులో గమాల్ అబ్దుల్ నాస్సర్ కాని, ఆనాటి వలసపాలన వ్యతిరేక జాతీయోద్యమ నాయకులందరి గొంతుల్లో, ఇవే భావాలు పలికేవి. వలసపాలన అవశేషాలు మిగలకుండా ముగియడానికి ప్రపంచశాంతి, సమతలు ఎంతైనా అవసరం. శాంతి, సమతల నీడనే, ఉక్కుపాదం కిందనుండి బయటపడిన ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడగల సమాజాల్ని నిర్మించుకోగలరు. 2024లో, ఆనాడు మావో ఇచ్చిన సందేశం నెమరువేసుకుంటూ, మనచుట్టూ చూస్తే –వలసపాలన నుండి స్వాతంత్ర్యం సాధించిన దేశాలు ఎన్ని ముందడుగులు వేశాయో, అదే సమయంలో, ఎంత మొండిగా అవే వలసవాద, సామ్రాజ్యవాద శక్తులు ఇప్పటికీ ఈ దేశాల ప్రగతిని అడ్డగిస్తున్నాయో కనిపిస్తుంది.ఈ రోజు పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న మారణ కాండ, ఇజ్రాయిల్ చేతిలో భీకరమైన బాంబు దాడులకి గురవుతున్న లెబనాన్ ? మనల్ని, తునకలు చేసి బయటికి రావాలనుకున్న వలస వాద గతంలోనే కట్టి ఉంచు తున్నాయి. సామ్రాజ్యవాద దేశాలు మనపై రద్దుతున్న యుద్ధాలు, మావో వక్కాణించిన 'నాగరికతల అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు', 'ప్రపంచ శాంతి, స్వేచ్ఛ' లకు అడ్డంకులు. వలసవాదం కింద నలిగిన బయటపడిన దేశాల ముందు రెండు దారులున్నాయి. ఒకరినొకరు ప్రత్యర్థులుగా చూస్తూ, మన సంపద, శక్తులని వినాశకర యుద్ధాలకి తగలపెట్టడమా, లేక మావో అన్నట్లు స్వేచ్ఛాప్రియ దేశాలతో అంతర్జాతీయ శాంతికాముక సమాజాన్ని నిర్మించడమా! సామ్రాజ్యవాద దేశాల కంపెనీలకు అతి చౌక ధరల్లో ముడి వస్తువులు సరఫరా చేయడానికి ఒకరితో ఒకరు పోటీ పడుతున్న మూడవ ప్రపంచ దేశాలు, తమ శ్రామికుల వేతనాలు తొక్కిపెడితే ? వారి శ్రమని దోచి బహుళ జాతి కంపెనీలు భారీ ఎత్తున లాభాలు ఆర్జిస్తున్నాయి. ప్రపంచ కార్మికులని దోచి కూడగట్టిన ఈ లాభాలని కొత్త టెక్నాలజీల అభి వృద్ధిపై వెచ్చించి, తమదేశాల ఉత్పత్తి శక్తుల్ని బలపరచుకుంటూ, టెక్నాలజీ పోటీలో ముందుంటూ, ఆధిపత్యం చెలాయిస్తున్న వీటి గుప్పిటనుండి మూడో ప్రపంచ దేశాలు బయటపడి, స్వయం ప్రతిపత్తి పెంచుకోవడం ఎలా? చాలీచాలని వేతనాలు, కొనుగోలు శక్తి లేని ఆర్థిక వ్యవస్థలో చిక్కుకున్న ఈ దేశాలు, అభివృద్ధికి అవసరమైన వనరులు ఎలా సమకూర్చుకుంటాయి? ఈ సమస్యని అధిగమించడానికి చైనాతో సహా, కొన్ని దక్షిణాది దేశాలు తమ తమ మార్గాలు ఎంచుకున్నాయి. ఈ విషయంలో చైనా అనుభవం చర్చించ దగ్గది. విప్లవం తరువాత చైనా తన దగ్గర ఉన్న కొద్దిపాటి వనరులు నేర్పుగా కూడగట్టుకుని, సోషలిస్ట్ రష్యా సహాయంతో పాత భూస్వామ్య వ్యవస్థను పెకిలించి, కొత్త వ్యవసాయిక వ్యవస్థకి పునాదులు వేసి, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విద్య, వైద్య వ్యవస్థలని దేశవ్యాప్తంగా నిర్మించి జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచింది. 1949, 1978 మధ్య సమయం చైనా అభివృద్ధి మొదటి దశ. ఈ కాలంలో చైనాలో ఏర్పడిన సమానత్వంవల్ల , విద్యావంతులై, ఆరోగ్యంతో ఉన్న జనాభా నిష్పత్తి తక్కిన మూడో ప్రపంచ దేశాల కన్నా చాలా ఎక్కువగా ఉండేది. రెండవ దశలో 1979 నుండి, విద్య, నైపుణ్యం, ఆరోగ్యాలలో ముందున్న ఈ శ్రామికవర్గం ఆధారంగా చేసుకుని ప్రభుత్వం బహుళ జాతి కంపెనీల పెట్టుబడులని ఆకర్షించింది. ప్రణాళికాబద్ధంగా, సాంకేతిక పరిజ్ఞానం స్థానిక కంపెనీల చేతిలోకి మారేట్లుగా, చైనాలోకి పెట్టుబడి తెచ్చిన విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. దేశ కరెన్సీ వినమయ ధరని మార్కెట్ శక్తులకి వదిలేయకుండా, ప్రభుత్వం అదుపు చేసింది. ప్రభుత్వరంగ సంస్థలను ఈ నూతన సాంకేతిక అభివృద్ధిలో భాగంగా చేసింది. ఉదారవాద అంత ర్జాతీయ వ్యవస్థ పరిధిలో ఉంటూనే, సాంకేతిక పరిజ్ఞానం కోసం సామ్రాజ్యవాద దేశాలపై ఆధారపడే అవసరాన్ని అధిగమించి చైనా సాధించిన గణనీయమైన ఆర్థిక, సాంకేతిక అభివృద్ధులకు కారణం పైన తెలిపిన ప్రణాళికలు.

# జాట్లదే ప్రాబల్యం.. బీజేపీపై గుర్రు.. కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా

**చండీగఢ్:** హరియాణా అసెంబ్లీకి అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో జాట్ల ప్రాబల్యం చాలా ఎక్కువ. ఇప్పుడు ఈ సామాజిక వర్గమే బీజేపీకి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. మరోవైపు జాట్ ఓట్లను పూర్తిగా తమ వైపు తిప్పుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. గంపగుత్తగా జాట్ల ఓట్లు ఎవరికి వెళ్తాయనేది ఆసక్తికరంగా మారింది.





**బీజేపీపై ఆగ్రహం..**


జాట్‌ల ప్రాబల్యం బీజేపీకి ఇబ్బందిగా మారింది. కాషాయ పార్టీ తమను నిర్లక్ష్యం చేసిందని, పదేళ్లపాటు ముఖ్యమంత్రి పదవిని తమ వర్గానికి దూరం చేసిందనే కోపం జాట్లలో ఉంది. రైతుల ఆందోళనలను బీజేపీ అణచివేసిందనే ఆలోచన జాట్ సామాజిక వర్గంలో బలంగా పాతుకుపోయింది. మొత్తం 90 నియోజకవర్గాల్లో 37 చోట్ల జాట్‌లదే ఆధిపత్యం. వారు ఏ పార్టీకి మద్దతుగా నిలిస్తే ఆ పార్టీ విజయం సాధించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారత సైన్య నియామకానికి కొత్తగా తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకం జాట్‌లకు నచ్చలేదు. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కోసం రైతులు చేస్తున్న ఆందోళనలను పట్టించుకోకపోవడం, రెజ్లర్ల ఆందోళనలను అణచివేయడానికి యత్నించడం, మనోహర్‌లాల్ ఖట్టర్‌ను తొలగించినప్పుడు జాట్ నేతకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వకపోవడం ఇలాంటివన్నీ బీజేపీపై వ్యతిరేకతను పెంచాయి. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముఖ్యమంత్రిగా ఉన్న మనోహర్ లాల్ ఖట్టర్‌ను మార్చి ఓబీసీ నేత సైనీని బీజేపీ తీసుకొచ్చింది. తమ వర్గానికి చెందిన నేతను ముఖ్యమంత్రిని చేయలేదనే కోపం జాట్ నేతల్లో మరింతగా బలపడింది. జాట్‌లు ఆగ్రహంగా ఉన్నారని గుర్తించిన బీజేపీ.. జాటేతర ఓట్లపై దృష్టి సారించింది. దీంతో జాటేతర అభ్యర్థులకు అధికంగా టికెట్లిచ్చింది. 2019లో 19, 2014లో ఇచ్చిన 24 మంది జాట్ అభ్యర్థులను బరిలోకి దింపగా.. ఈసారి కేవలం 16 మందినే నిలబెట్టింది. హరియాణాలో ఓబీసీలు 30 శాతం ఉంటారు. గణనీయ సంఖ్యలో ఉన్న ఓబీసీ ఓటర్లను ఆకట్టుకోవడం ద్వారా జాట్ల ద్వారా వచ్చే నష్టాన్ని భర్తీ చేయొచ్చని బీజేపీ భావిస్తోంది. కాంగ్రెస్‌కు జాట్‌లతోపాటు ముస్లింలు మద్దతుగా నిలుస్తున్నారు. బీజేపీ ధోరణి ఆ పార్టీకి కలిసొస్తోంది. జాట్లు, ముస్లింల ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్‌కు పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**తిరుగుబాటు సమస్య**

టికెట్ ఆశించి భంగపడ్డ వారు సొంత పార్టీలపై తిరుగుబాటు చేసి స్వతంత్రంగా బరిలోకి దిగారు. దాదాపు 20 నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలకు తిరుగుబాటుదారులు తలనొప్పిగా మారారు. బలమైన పోటీనిస్తే ఓట్లు చీలి ఎవరికి లాభిస్తుందోననే ఆందోళన అన్ని పార్టీల్లో ఉంది.

# న్యూఢిల్లీలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం వద్ద బలగాలు మోహరింపు

**టెహ్రాన్ :** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతుంది. మంగళవారం ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీగా క్షిపణి దాడులకు దిగింది. ఇటువంటి పరిస్థితుల్లో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని భారతీయ రాయబార కార్యాలయం అక్కడి భారతీయులకు బుధవారం కీలక సూచన చేసింది. అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది. స్థానిక అధికారులు సూచించిన ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఇరాన్‌లోని భారతీయులకు విజ్ఞప్తి చేసింది. అలాగే ఏదైన అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు రాయబార కార్యాలయంలోని అధికారులతో సంప్రదించాలని స్పష్టం చేసింది. దేశంలోని తాజా పరిస్థితులను తమ కార్యాలయం ఎప్పటికప్పుడు గమనిస్తుందని టెహ్రాన్‌లోని భారతీయ రాయబార కార్యాలయం తెలిపింది. ఇక ఇజ్రాయెల్ రాజధాని టెలి అవివ్‌లోని భారతీయ రాయబార కార్యాలయం మంగళవారం ఇదే తరహా ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దేశంలో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో భారతీయులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అవసరమైతే తప్ప బయటకు వెళ్ల వద్దని పేర్కొంది. స్థానిక అధికారులు సూచించిన ఆదేశాలకు తూచా తప్పకుండా



పాటించాలని దేశ వాసులకు ఇజ్రాయెల్‌లోని భారతీయ రాయబార కార్యాలయం సూచించింది. అత్యవసర సమయాల్లో అవసరమైతే రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలంటూ 972-547520711, o972-543278392 ఫోన్ నెంబర్లను సైతం అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఇక దేశంలోని పరిస్థితులను తమ కార్యాలయం ఎప్పటికప్పుడు గమనిస్తుందని స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయెల్‌పై మంగళవారం ఇరాన్ దాదాపు 180 మిస్సైళ్లతో దాడి చేసింది. వాటిలో చాలా భాగం మిస్సైళ్లను ఇజ్రాయెల్ నాశనం చేసిన విషయం విధితమే. ఇక ఇరాన్, ఇజ్రాయెల్‌లోని ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ రెండు దేశాల యా దేశాలకు వెళ్లే ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని భారతీయులకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది. ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో 18 వేల మంది భారతీయులు నివసిస్తున్నారు. ఇక ఇరాన్‌లో 5 నుంచి 10 వేల మంది భారతీయులు ఉన్నారని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణాంకాలను వెల్లడించింది. ఇంకోవైపు దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం వద్ద భద్రతను పెంచారు. గతంలో అంటే.. 2021, 2023లో బాంబు పేలుళ్లు సంభవించాయి. అదికాక.. ఇజ్రాయెల్‌పై ఇరాన్ మిస్సైళ్ల దాడికి నిన్న తెగబడింది. దీంతో భారత ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా అప్రమత్తమైంది. ఆ క్రమంలో మన దేశంలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం వద్ద భారీగా బలగాలను మోహరించారు.

## జమ్మికుంట చౌరస్తాలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతోత్సవం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 02:** జమ్మికుంట గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ –బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి సేవలు కొనియాడారు మహాత్మా గాంధీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపిన వ్యక్తి ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా పోరాటం విదేశీ వస్తువుల తిరస్కరణ గాంధీ నాయకత్వంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహాత్మా గాంధీ సిద్ధాంతాలను వారి యొక్క ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు పోవాలని ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు చేనేత దుస్తులు వాడాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాది సాంబమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి రవీందర్ యెగ్గని శ్రీనివాస్ దొంగల భాస్కర్ బుర్ర కుమార్ గౌడ్ మడిపల్లి అశోక్ దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో డ్రగ్స్ కలకలం..

దేశ రాజధాని ఢిల్లీ నగరంలో అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లింగ్ ముఠాగుట్టు రట్టయ్యింది. 500 కిలోల కొకైన్‌ను ఢిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విలువ రూ. 2వేలకోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఈ కేసులో నలుగురు నిందితులను ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అరెస్టు చేసింది. పక్కా సమాచారం మేరకు స్పెషల్ టీం సౌత్ ఢిల్లీలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామని.. మార్కెట్‌లో విలువ రూ. 2వేలకోట్లు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. ఇటీవల పోలీసులు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొని.. ఇద్దరు ఆఫ్ఘన్లను అరెస్టు చేశారు. ఇద్దరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా.. ముఠా గుట్టురట్టయ్యింది.

## గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి కృషి

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ (బుధవారం) మరో ముఖ్యమైన పథకాన్ని ఆవిష్కరించారు. జార్ఖండ్‌లో 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్'ను ఆయన ప్రారంభించారు. ఏకంగా రూ. 80 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ఈ పథకం కింద 5 కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందనున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్' కింద సుమారు 63 వేల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, 5 కోట్లకు పైగామంది లబ్ధి పొందుతారని తెలిపారు. " సుమారు రూ. 80,000 కోట్ల నిధులతో ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్‌ను ప్రారంభించాను. సుమారు 63 వేల గిరిజన గ్రామాల అభివృద్ధిని కవర్ చేస్తుంది. సుమారు 5 కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందుతారు. భగవాన్ బిర్సా ముండా పుట్టిన నేల నుంచి ఈ పథకం ప్రారంభం కావడం ఆనందంగా ఉంది" అని ప్రధాని మోదీ చెప్పారు. గిరిజన యువతకు చక్కటి విద్యావకాశాలు లభించినప్పుడే గిరిజన సమాజం అభివృద్ధి చెందుతుందని, అందుకే గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 40 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభం కానున్నాయని, ఇప్పటికే 25 స్కూల్స్‌కు శంకుస్థాపన జరిగిందని అన్నారు. ధరి ఆబాబ జనజాతీయ గ్రామ్ ఉత్కర్స్ అభియాన్ కాకుండా.. జార?ండ్‌లోని హజారీబాగ్‌లో మరో రూ. 83,300 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కాగా 17 రోజుల వ్యవధిలో ప్రధాని మోదీ జార్ఖండ్‌లో పర్యటించడం ఇది రెండవసారి. ఇక జార్ఖండ్ అభివృద్ధి కార్యక్రమాలపై ఎక్స్ వేదికగా కూడా మోదీ స్పందించారు. జార్ఖండ్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామిని అయ్యే అవకాశం ఇవాళ మరోసారి నాకు దక్కింది. కొన్ని రోజుల క్రితమే నేను జంషెడ్‌పూర్‌కు వచ్చాను. వందల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాను. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద జార?ండ్‌లోని వేలాది మంది పేదలకు సొంత పక్కా ఇళ్లు లభించాయి. ఇక రోజుల వ్యవధిలోనే జార?ండ్‌లో రూ. 80 వేల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ పథకాలు గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి సంబంధించినవి" అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు.

## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు

**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ స్థాయిలో క్షిపణులతో దాడుల నేపథ్యంలో ఆ రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం సూచలను జారీ చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దని భారతీయులకు సూచించింది. ఆ దేశంలో ఉన్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలని కోరింది. సహాయ సహకారాల కోసం టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులు, భద్రతా పరిస్థితిలో తీవ్రతను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. భారతీయ పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలను నివారించాలని సూచించారు. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

## గుట్కా తిని రోడ్డుమీద ఉమ్మేసే వాళ్లను ఇలా కట్టడి చేయొచ్చు... చిట్కా చెప్పిన గడ్కరి

**నాగపూర్:** గుట్కాలు తిని రోడ్ల మీద ఉమ్మేసే వాళ్లను కట్టబడి చేయడానికి కేంద్రం మంత్రి నితిన్ గడ్కరి ఓ చక్కటి ఐడియా ఇచ్చారు. పాన్, మషాలా, గుట్కాలు తిని రోడ్లమీద ఉమ్ములు వేసే వాళ్ల ఫోటోలు తీసి వార్తాపత్రికల్లో ప్రచురించాలని సూచించారు. గాంధీ జయంతి సందర్భంగా నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ బుధవారంనాడు నిర్వహించిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో గడ్కరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రవేశాల్లో చెత్తాచెదారం పడేసే వాళ్లకు కూడా మంత్రి చురకలు వేశారు."మన దేశ ప్రజలు చాలా తెలివైన వాళ్లు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com